# జీవితం - నాటకం

రచన :
శ్రీమతి పసల సీతారత్నమాంబ

రాధిక కిటికీ దగ్గర నిలబడి శూన్యంలోకి చూస్తుంది. శూన్యంగాక మిగిలిందేముంది. భారంగా నిట్టూర్చింది. కళ్ళనుండి జల జల నీళ్ళు రాలాయి. అప్పుడే బాబు పోయి నెల రోజు లవుతుంది. ఈ నెల రోజులు ఎలా ప్రొద్దు గ్రుంకింది. ఎలా తెల్లవారింది తనకు తెలియటం లేదు. బాబు లేని యిల్లు దేవుడు లేని గుడిలా వెలవెల పోతుంది. టేబుల్ మీద ఉన్న ఆట వస్తువులు మా నేస్తం ఏది అని దీనంగా చూస్తున్నాయి. బాబుకి ఆ జ్వరం ఏం టైంలో వచ్చిందో కాని బాబుని పొట్టన పెట్టుకుంది.

దీనికంతటికి కారణం ఆయనే. ఔను! బాబుకి జ్వరం వచ్చింది హాస్పిటల్లుకు తీసుకువెళ్ళండి! 'అంటె' టాబ్లెట్సు తెప్పించి ఇయ్యి రాధ, నాకు టైం అయిపోయింది అంటూ వెళ్ళిపోయాడు. ప్రక్కింటి కుర్రాడితో టాబ్లెట్సు తెప్పించివేసి, వేడి వేడి కాఫీ పట్టింది. కొంచెం సేపటికే కాఫీతోబాటు, టాబ్లెటుకూడా వాంతి చేసుకున్నాడు. బాబుని శుభ్రంచేసి పడుకోబెట్టి, బాబు ప్రక్కనే కూర్చుంది.

'బాబుకు ఎలా ఉంది' అంటూ లోపలికి వచ్చాడు రఘు.

'ఇదిగో ఇలాగ ఉంది' అంది కాస్త కోపంగానే.

రాధిక మాటలు సరిగ వినకుండా 'బాబు ఇలా చూడమ్మా' అంటూ బాబువైపు నడిచాడు. నీరసంగా కళ్ళు తెరచి 'నాన్నా!' అంటు చేతులుచాపాడు కిశోర్. బాబుని బుజాన వేసుకుని హాస్పటలుకు నడిచాడు రఘు. బట్టలైన మార్చుకోకుండా వెళ్ళారు, అనుకుంటూ వంటింట్లోకి నడిచింది రాధిక. రఘు మీద కాస్త కోపం, దాని స్థానే జాలి నిండుకుంది మనస్సులో. ప్రొద్దున పది గంటలకు గుప్పెడు మెతుకులు తిని వెళ్ళి సాయంత్రం 5 గంటలకి ఒకోసారి 6 గంటలకు వస్తాడు, ఆదివారాలు కూడ ఆఫీసుకు వెళ్తుంటాడు.

'అందరూ సిక్కు లీవులు పెట్టి ఇంటి దగ్గరుంటుంటే, మీరు శెలవు రోజునకూడ ఆఫీసుకు వెళ్ళకపోతే ఏం ముంచుకు పోయింది. వాళ్ళందరికంటె ఎక్కువ జీత మిస్తున్నారా మీకు' అనేది రాధిక.

'జీత మెక్కువ ఇవ్వరు. కాని 'మంచి' అనే బిరుదు మాత్రం ఇస్తారు. వారిచ్చినా ఇవ్వకపోయినా మన పనిని మనం సంపూర్తిగా చేశామనే తృప్తి మిగుల్తుంది, అంటూ ఉపన్యాసం చెప్తున్న రఘు నోటికి చెయ్యి అడ్డు పెట్టి నవ్వుతుంది,

'ఇంకే ఉపన్యాసాలు వద్దు బాబు. మీ అలవాట్లు మాత్రం మీరు మానరు. అనవసరంగా నాకెందుకీ కంఠ శోష.'

'ఊ! మరి అలా దారికిరా! మరినే వెళ్ళిరానా!' అంటు బాబు టాటా చెప్పి వెళ్ళాడు.

మలుపు తిరిగేవరకు చూసి దీర్ఘంగ నిట్టూర్చి లోపలికి వస్తుంది.

ఆలోచించుకుంటు కాఫీ కలిపింది. 'రాధ!' అంటు ముందుకు వచ్చాడు రఘు. కాఫీ గ్లాసు చేతికిచ్చి బాబును తీసుకుంది రాధిక.

చేతిలో టాబ్లెట్సు రాధకి చేతిలో పెడ్తూ ఇవి 3 గంటల కొకసారి వేయమన్నారు డాక్టరు. ఇంజక్షనిచ్చి మరేం ఫర్వాలేదన్నాడు అన్నాడు కాఫీ సిప్ చేస్తూ!

బాబుని పడుకోబెట్టి దుప్పటి కప్పి ఖాళీ గ్లాసు తీసుకెళ్ళటానికి వచ్చిన రాధికను ఈసారి పరీక్షగా చూశాడు. ముఖం నలిగిపోయి నీరసంగా ఉంది, గ్లాసు టేబుల్ మీద పెట్టి రాధిక చేయి పుచ్చుకున్నాడు.

'రాధా ప్రొద్దున్నుండి అన్నం తినలేదుకదూ! ఇదంతా నామీద కోపమా లేక బాబుకి జ్వరం తగ్గలేదనా! రేప్పాటికి బాబు ఇంటిలో గంతులువేయడూ ఏది ఒక్కసారి నవ్వు రాధ!' రాధిక వచ్చిరాని నవ్వు నవ్వింది, రఘు హృదయం కొంతవరకు తేలిక పడింది.

రాధిక వెనుకే వంటింట్లోకి నడిచాడు రఘు. ఆ కబురు, ఈ కబురు చేసుకుంటు వంట పూర్తిచేసింది రాధిక. మధ్యలో బాబుకి మందు వేసి పడుకోబెట్టింది. పనులన్ని ముగించుకుని రఘుకి భోజనం వడ్డించింది. 'రాధా! మరి నీవో'

'తరువాత తింటాను.'

'నేనూ అంతే అంటు' పీటమీదనుంచి లేవబోతున్న రఘుని కూర్చోబెట్టి తనుకూడా వడ్డించుకుంది. ఇద్దరు భోంచేసి బాబుదగ్గరకు వచ్చారు, బాబుకు కొంచెం తెలివి వచ్చింది. కాని జ్వరం తగ్గలేదు. బాబు ప్రక్కలో కూర్చుని వళ్ళంత నిమురుతూ, ఏవో ఆలోచిస్తూ చటుక్కున జ్ఞాపకంవచ్చినవానిలా! 'రాధా! ఇక నే వెళతాను. తలుపేసుకో!' అంటూ బట్టలు మార్చుకో సాగాడు. రాధికకు చడ్డకోపం వచ్చిది. 'ఏం ఈ ఒక్క రాత్రికి రిహార్సల్సుకు వెళ్ళకపోతే, కొంప అంటుకోవుగాని ఇంట్లో ఉండండి, బాబు ఉండుండి కలవరిస్తున్నాడు. నాకు భయమేస్తుంది.' చిన్నగా బ్రతిమలాడుతున్న ధోరణిలో అంది,

రాధా! బాబుకు వచ్చిన భయంలేదు, తెల్లవారే సరికి తగ్గిపోతుంది_నాటకం ఎక్కువ రోజులులేదు. రిహార్సల్స్ కెళ్ళక పోతే ఎలా! అందులో పోటీకి ఇచ్చిన నాటకం' కొంచెం తగ్గు స్వరంలో అన్నాడు.

'ఔను! మీ నాటకాలు, మీరు, మీలోకం, అంతే! ఇల్లు, ఇల్లాలు, పిల్లలు వీరు చచ్చినా బ్రతికినా బాధలేదు.'

'రాధా! ఆపు నీ ధోరణి' భరువుగా అన్నాడు.

'నేను కాని పనులేం చేయటంలేదు. నీ భర్త రంగస్థల నటుడు కావటం నీకు నామోషీగా ఉందా, నీ భర్త పేరు ప్రతిష్టలు నీకావా? పిచ్చిపిచ్చి ఆలోచనలు మాని తలుపేసి పడుకో! బూట్లు టక్ టక్ లాడించుకుంటూ బయటకు నడిచారు. రాధ ఆలోచిస్తూ అలాగే నిలబడింది కొంచెంసేపు. తలుపు గడియపెట్టి బాబు పక్కలో కూర్చుంది. మనసు గతాన్ని వెతుక్కుంటూ పరుగులు తీసింది.

*   *   *   *

ఆ రోజు కాలేజీ వార్షికోత్సవం, ఆ సందర్భాన రఘు, ఇంకా కొంతమంది స్టూడెంట్సు కలసి 'జీవితం' నాటకం వేశారు. అందులో హీరోగా నటించిన రఘు అందరి మనసులు ఆకట్టుకున్నాడు. పెద్ద లందరు రఘుకి, ఉజ్వలమైన భవిష్యత్తుందని అభినందించారు. అందరితోపాటు రమ అభినందనలు తెల్పింది.

గ్రీను రూమ్‌లో మేకప్ కడుక్కుని, బట్టలు మార్చుకొంటున్న రఘు అడుగుల చప్పుడువిని వెనుదిరిగి చూశాడు. హర్టీ! కంగ్రాచ్యులేషన్స్ రఘునాథ్ గారు తలెత్తి రాధిక వంక చూశాడు. చెలికత్తెల మధ్య 'రాకుమారిలా!' ఉంది రాధ చుట్టురా స్నేహితులతో!

రఘు చూపులతో కలుసుకొన్న రాధిక కళ్లు కిందికి వాలాయి.

'థ్యాంక్స్, రాధిక గారు' అన్నాడు సంతోషంగా!

'వస్తామండీ' అంటూ బయటకు నడిచింది రాధిక.

'ఆనాటి పరిచయం_కొద్ది కాలంలో ప్రణయంగా_ ఆ తర్వాత పరిణయంగా మారింది - పెద్ద లడ్డు గోడలు పెడతారనే ఉద్దేశంతో రిజిస్టరు మేరేజి చేసుకున్నారు, కొద్దిమంది స్నేహితుల సమక్షంలో. పెళ్ళైన కొత్తలోనే నాటకాల సంసలోచేరి నాటికలు, నాటకాలు చాలా ఆడేవాడు, అప్పుడు ఇదే ధోరణిలో; 'ఇప్పుడు వెళ్ళక పోతేనేం అనేది' రఘు దగ్గరగా వచ్చి-

రాధికను హృదయానికి హత్తుకుని వదిలేస్తూ 'తప్పు రాధ! అలా అనకూడదు స్త్రీ ఎప్పుడూ మగవాడిని ఇంట్లో కట్టిపడేయాలని చూడకూడదు_వాళ్ళ ప్రపంచపులో వాళ్ళని స్వేచ్ఛగా పోనివ్వాలి. అప్పుడే భార్యంటే నిజమైన ప్రేమ_అనురాగం కలుగుతాయి'_'అంతే గాని నాకోసం ఆ నాటకాలు వదులుకో రన్నమాట'

నాటకాలకోసం నిన్ను కూడా వదులుకోలేను, ఆ నాటకాలే మన ప్రణయానికి 'నాందివాక్యం పలికినవన్న మాట మర్చిపోతున్నావు.' ఆఁ లైటైంది అని అంటు వీధిలోకి అడుగు పెట్టేవారు.

కాలంలో మార్పు లేదు. గిర్రున తిరుగుతూనే ఉంది. రఘులో మార్పులేదు. నాటకాలు వేస్తూనే ఉన్నాడు, ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగంచేస్తూ! కాని ఈ నాలుగు సంవత్సరాలలో తనలో చాలా మార్పువచ్చింది. ఇదివరలో లా రఘునడ్డు పెట్టడం మానివేసింది. తన ఆలోచన ఎప్పుడు తన బాబు కిశోర్ చుట్టు తిరుగుతుంటాయి. ఇల్లు, బాబు తప్పితే మరేమి వ్యాపకాలుండేవి కావు. రఘుకేసి ఒకసారి రాధికను చూస్తే విపరీతమైన జాలివేసేది. తన వాళ్ళందర్ని వదలి నన్ను చేసుకుని ఏం సుఖపడ్తుంది అనుకునేవాడు. ఎలాగో వీలు చూసుకుని రాధని ఒకొక్కసారి సినిమాకో షికారుకో తీసుకెళ్తుండేవాడు. 'రాధా! ఇంట్లో కూర్చుంటే ఎప్పుడు మరీ బోరుగా ఉందేమో, పక్కింటి పిన్నిగారితో సినిమాకెళ్ళరాదు' అనేవాడు ఆఖరికి నవ్వుతూ, పోనిద్దురు, మీరులేకుండా సినిమా చూచిన ఒకటే, చూడకపోయిన ఒకటే హాయిగా ఇంట్లో కూర్చుని బాబుతో ఆడుకుంటుంటే టైం పాస్ కాకపోవటమంటు ఉండదు. తనమీద రాధికకున్న ప్రేమాభిమానాలకు మనస్సంతా మహాజ్ఞతలో నిండిపోయేది. కాని తను మాత్రం కళామీ తల్లినివదులు కోలేడు. తనను నటుడిగా లోకం గుర్తించాలి. ఉత్తమ నటుడిగా, కళోపాసకునిగా, నటనాగ్ర శిఖరాలనందుకోవాలి, ప్రతిభ_పట్టుదలుంటె మానవుడు చేయలేనిదేమిలేదు. ఇదే తన ఏకైక ఆశయం, రాధికకు మాత్రం 'బాబు బాబు' బాబుని మాత్రం చక్కని క్రమశిక్షణలో పెంచాలి: ఎప్పుడు చిన్నారి కిశోర్ గురించే ఆలోచన. తన వారందర్ని వదులుకొని రఘుకోసం వచ్చేసింది. రఘు తన వ్యాపకాల్లోపడి తన ఉనికినే గమనించలేదు. ఐనా రఘులమీద కోపంలేదు. తను మాత్రం ఏం చేస్తారు. తీరికగా ఇంటిదగ్గర ఉన్నప్పుడు బాబుతో ఆడుకుంటూ, తనలో కబుర్లు చెప్తుంటే ఎప్పుడు ఇలాగే ఉండిపోతే బాగుండు ననిపించేది.

బాబు 'అమ్మా, అంటూ పెద్దగా కేకవేశాడు' ఆ పిలుపుకి త్రుళ్ళిపడి బాబు ఒళ్లు చూసింది. జ్వరం పెద్దగా కనబడలేదుగాని బాధతో మెలికలు తిరిగిపోసాగాడు. బాబు బాధను చూసుడ కళ్లుమూసుకుంది. మెల్లగా పొట్ట నిమరసాగింది. ఉన్నట్లుండి హృదయ విదారకంగ కేకలు పెట్టసాగాడు. రాధిక కేమి చేయటానికి తోచలేదు.

ఒక్కసారి కేకలు ఆగిపోయి ఒళ్ళు చల్లబడింది. 'బాబు' అంటూ గట్టిగా కేక పెట్టి స్మారకం లేకుండ పడిపోయింది. రాధిక కేక విన్న ఇరుగు పొరుగువారు పరుగెత్తుకొచ్చారు. చనిపోయిన బాబుని, స్మారకం లేని రాధికను చూసి నిశ్చేష్టులయ్యారు. జ్వరంవచ్చిన పిల్లాడిని వదిలి ఇంట్లో లేకుండా వెళ్ళిన రఘుని తలా ఒక మాట అన్నారు.

మూర్తి భార్య కమలమాత్రం బాధపడ్తూ, మౌనంగా రాధికకు సపర్యాలు చేయసాగింది. మూర్తిని, రఘుకోసం పంపింది. మూర్తి, రఘు ఒకే ఆఫీసులో ఉద్యోగం చెయ్యటంవలన, మగవాళ్ళే కాకుండ, కమల, రాధిక కూడ బాగా స్నేహంగ ఉంటారు. బాబంటే, మూర్తి దంపతులకు చాల ముద్దు.

మూర్తి అలా వీధిలో కెళ్ళగానే రఘు ఎదురొచ్చాడు.

'ఎక్కడకు మూర్తి భయలుదేరావు' ఆశ్చర్యంగా అడిగాడు రఘు.

'నీకోసమే వస్తున్నాను...' తలవంచుకుని ఉన్నాడు మూర్తి.

'నాకోసమా, బాబుకి జ్వరం ఎలాఉంది' మూర్తి వంక భయం, భయంగా చూస్తూ అన్నాడు. మౌనంగా ఇంట్లోకి నడిచాడు మూర్తి. మూర్తి ననుసరించాడు రఘు.

లోపలికి వచ్చిన రఘు బాబువంక, రాధికవంక అయోమయంగా చూస్తూ, క్షణంలో విషయాన్ని అవగాహన చేసుకుని, బాబు, రాధా అంటూ ఏడ్వసాగాడు. అప్పుడే స్పృహ వస్తున్న రాధిక రఘుని చూసి 'ఏమండి_మన బాబండి'_అంటూ రఘు చేతులుపట్టుకుని ఏడ్వసాగింది. రాధికను చూసిన రఘుకు దుఃఖమాగలేదు. ఆ దంపతులను చూస్తుంటె అందరిగుండె నీరయ్యింది. జరగవలసిన తతంగమంతా జరిగింది. బాబుని స్వయంగా స్మశానానికి తీసుకెళ్ళాడు రఘు. మూర్తి, ఇంకా మిగిలిన స్నేహితులు వెంట వెళ్ళారు. తిరిగి ఇంటికి వస్తూంటే రఘు గుండెలు బరువెక్కాయి. బాబును నేను ఈ చేతులోనే ఆడించి, ఈ చేతులతోనే మన్ను వేసి వెడుతున్నానా, అంటు బాల బాధపడ్డాడు. ఎలాగో అనునయించి స్నేహితులు ఇంటికి చేర్చారు.

బాబులేని ఇల్లు బోసిగా ఉంది. రాధిక కళ్లు ఏడ్చి, ఏడ్చి ఉబ్బినవి. రఘుని చూచిన రాధిక 'వచ్చారా! బాబుని ఏంచేసి వచ్చారు, మీ కలామతల్లి నా బుని బలివేశారా' అంటూ పిచ్చిగా నవ్వింది. రఘు నివ్వెరపోయి 'రాధికకు మతి భ్రమించలేదుకదా!' పిచ్చిగా చూశాడు రాధిక వంక.

'ఎందుకలా చూస్తారు బాబుకి జ్వరం రాగానే హాస్పిటల్‌కు తీసికెళితే తప్పక బతికేవాడు. అంతెందుకు, బాబు పలకరిస్తున్నాడని ఇంటిదగ్గర వుండమన్నా ఉండలేదు, బాబుమీద మీకు నిజమైన ప్రేమ ఉంటే బాబును వదలివెళ్తారా,'

'రాధ' బాధగా అరిచాడు. ఎవరో బాకులతో పొడిచినట్లున్నాయి...రాధిక మాటలు. 'రాధా' ప్రేమగా పిలిచింది కమల.

'అంతా కర్మ, అన్నయ్య నేమి అనకు ఇలా జరుగుతుందని ఎవరుమాత్రం ఊహించారు,' రాధిక కట్లతుడుస్తు అంది.

'ఖర్మ, సిద్ధాంతము, మనస్సుకి ఉరట కలిగించొచ్చుకొని, భరించటం ఎంత కష్టము కమల వదినా' అంటూ కమలను చుట్టేసి బావురుమంది రాధిక. రోజులు గడుస్తున్న కొద్ది చిక్కి శల్యమవ సాగింది రాధిక. మౌనంగా శూన్యంలోకి చూస్తుకూర్చొనేది. వంటకూడా రఘే చేస్తున్నాడు.

'రాధా...' శూన్యంలోకి చూస్తున్న రాధా ఉలిక్కిపడింది.

'రాధా...నీవిలా దిగులేసుకుంటే, నే నేమైపోతాను. ఈ రోజే నాప్రయత్నం నిన్నొంటరిగా వదలివెళ్ళ బుద్ధి కావటంలేదు. కాని వస్తానని మాటిచ్చానుగదా? అందులో పోటీకిచ్చిన నాటకం, తప్పనిసరిగా వెళ్లాలి. నీవు చిరునవ్వుతో సాగనంపితే ఫస్టుప్రైజ్ నాకే వస్తుంది' బుజాలు చుట్టు చేతులువేస్తు అన్నాడు.

మౌనంగా రఘు హృదయంపై వాలి కళ్ళు మూసుకుంది, మూసుకున్న కళ్ళనుండి ఆగని కన్నీళ్ళు రఘు హృదయంలోకి చొచ్చుకుపోయాయి.

రఘు నెవరో గుండెలమీద బలంగా గుద్దినట్టుగా ఉంది.

'రాధా...' కళ్ళుతుడుస్తూ తల నిమురుతూ బుజ్జగించసాగాడు.

'నీవు ధైర్యంగా ఉండాలి, జీవితమంత పూలబాటగ ఉండదు. మధ్యలో ముళ్ళుకూడా ఉంటాయి. ముళ్ళు గుచ్చుగోగానే అక్కడే ఆగకుండ, ముందుకు నడుస్తుంటె, బాధ క్రమంగా మాయమవుతుంది. ఏది ఒక్కసారి నవ్వుతూ, ఇల్లాలు చిరునవ్వుతో వస్తే కాని పనులకు అడ్డం ఉండదట, మా అమ్మ అనేది. ఏదీ త్వరగా నవ్వాలి. ...ఒన్...టూ...త్రీ'

రాధిక పక పక నవ్వింది. చాలారోజుల తర్వాత నవ్వుతున్న రాధికను చూసి తృప్తిగా నిట్టూర్చాడు

(తరువాయి 28వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

రఘు, రాధిక వాకిలివరకు వెళ్ళి రఘుని, సాగనంపింది. రఘు వెళ్తుంటె మనస్సు అంతా ఆదోలా ఉంది. ఇదివరకు ఎన్నోసార్లు, రఘుని ఎంతో సంతోషంగా పంపించేది. రఘు, కనుమరుగయేవరకు చూస్తూ విపరీతమైన గుండెనెప్పి వస్తుంటె మెల్లగా లోనికివచ్చింది. ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రపోయింది. పనిమనిషి 'రంగి!' లేపే వరకు మెలకువ రాలేదు.

'ఇళ్ళన్నీ అయిపోయాయి అమ్మగారు, చాల ప్రొద్దెక్కిపోయింది,' అంటు వెళ్ళి తన పని చూసుకుంటుంది. ఈపాటికి రఘు, రాజమండ్రి వెళ్ళి ఉండాలి అనుకుంటూ, టేబుల్ గడియారం వంక చూసింది. గడియారం ప్రక్కపోటోలో 6 నెలల కిశోర్ తన వంకచూస్తూ అంతంగా నవ్వుతున్నాడు. 'బాబు నా ఒడివదిలి భగవంతుని ఒడలో చేరావా నా తండ్రీ!' బాగా కళ్లుమూసుకొని, నీరసంగ మంచంమీద వాలింది. 'బాబు లేని జీవితం, అంధకారంగా కనిపిస్తుంది. ఈ రోజు, రఘు కూడ లేకపోవటంతో తన పరిస్థితి మరి అధ్వాన్నంగ ఉంది. కాఫీ వద్దన్నా వినకుండా బలవంతాన త్రాగించేవాడు. అటు ఆఫీసులో వర్కు:, ఇంట్లో పని, రాత్రి నిద్రలేకుండా నాటకాల రిహార్సులు పాపం ఆయనకు రెస్ట్ లేదు' అనుకుంది జాలిగా మనసులో.

రంగి పని ముగించుకుని వెళ్తూ 'అమ్మగారు వెళ్తున్నానండి'

'హోటల్ కెళ్ళి కాఫీ తెచ్చి పెట్టు రంగీ, కాఫీకూడా చేసుకోలేను.' అంటూ ఫ్లాస్కు తీసుకురావటానికి లోపలికి వెళ్ళింది. విపరీతమైన నీరసంగ ఉండటంవల్ల గడప దాటుతూ బోర్లపడింది. ఫ్లాస్కు అంతదూరాన పడి ముక్కలు, ముక్కలయింది. గడపు తగిలి నుదురు చిట్లటంతో రాధికకు స్పృహ లేకుండ పోయింది. రంగి భయంలో పరుగెత్తుకుంటు వెళ్ళి కమలతో చెప్పింది. రంగి చెప్పగానే మూర్తి, కమల పరిగెత్తుకొచ్చారు. రంగి, రాధికను ఒడిలో పెట్టుకుని, పమిట చెంగుతో కారుతున్న రక్తప్రవాహాన్ని ఆపటానికి ప్రయత్నించి, కమలముఖంపై చల్లని నీళ్లుచల్లి, రంగి సహాయంతో మంచంపై పడుకోబెట్టింది. నీళ్లు చల్లిన ముఖాన్ని మృదువుగా టవలుతో వత్తుతూ 'రాధీ' అంటూ పిలిచింది. మెల్లగా కళ్లు విప్పిన రాధిక 'ఏమిటి కమల వదిన, నాకేమిటోలా ఉంది. ఏమైంది నాకు' అంది, జరిగినదంతా జ్ఞప్తికి తెచ్చుకుంటూ, ఇంతలో డాక్టరుతో కలసి మూర్తి రావటంలో లేచి నిలబడింది కమల. పరీక్షచేసిన డాక్టరు ముఖం నల్లగా అయిపోయింది. (సశేషం)

(3వ పేజీ తరువాయి)

## రక్షణ అభివృద్ధి

మనకు తగినంత ధనం ఉన్నట్లయితే, ఒకవంక ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే రక్షణ సామర్థ్యాన్నికూడా పెంచుకోడానికి వీలయేది. చాలా దేశాలలో, ముఖ్యంగా విజాతీ పరిపాలననుండి కొత్తగా విముక్తిపొందిన దేశాలలో ధనాభావం పెద్ద సమస్యగా పరిణమించింది.

ఇండియా దీర్ఘమైన సరిహద్దును కాపాడుకోవాలి, స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మనం దురాక్రమణకు గురి అయినాము. ఆ దురాక్రమణదార్లు పూర్తిగా ఇంకా తొలగిపోలేదు. మన స్వాతంత్ర్యానికి ఏర్పడిన ఈ ప్రమాదాన్ని ఎదుర్కోడానికి తగినంత సాయుధబలా లేకాక టాంకులు విమానాలవంటి ఖరీదైన సామగ్రినికూడా మనం సేకరించుకోవాలి. దీనికి అపారంగా ధనం అవసరం



"'చెల్లెలి కాపురం' చిత్రంలో మణిమాల,